క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న నర్సింహా రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నర్సింహా రెడ్డి గతంలో చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా, మునుగోడు ఉప ఎన్నికల వరకు ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు.

పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వరనాయక్



భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా ఎస్. వెంకటేశ్వరనా యక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన వీరా రెడ్డి మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్ ఆలె నాగరాజు, చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, వెంకటేశం, అయిలయ్య, వంశీ, దిండు భాస్కర్, నల్ల శివప్రసాద్, ఉష్కాగుల నాగరాజు, భావనాఋషి పాల్గొన్నారు.

భువనగిరి మండల ప్రత్యేకాధికారిగా శోభారాణి

భువనగిరి రూరల్ : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, ఎంపీఓ దివాకర్, పీఆర్ ఏఈ రాజేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండు రావు, ఐబీ ఏఈ భారయ్య, ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్ పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాలను అమలు చేయాలి

భువనగిరి : భూ హక్కు చట్టాలను అమలు చేయాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్, కన్వీనర్ నూనె వెంకటస్వామి, రిటైర్డ్ జస్టిస్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భూ సాధన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అక్రమంగా భూములను ఆక్రమిస్తున్న వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపాల్, శ్రీనివాస్‌గౌడ్, జంగయ్య, కోమురయ్య, రామచందర్, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర ఇన్‌చార్జ్‌గా మొగులయ్య



రామన్నపేట : బీజేపీ ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర ఇన్‌చార్జ్‌గా రామన్నపేటకు చెందిన నకిరేకంటి మొగులయ్యను నియమిస్తూ గురువారం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. దళితుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం



నిరసన తెలుపుతున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు

భువనగిరి : మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాలు మాధురి చంద్ర అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హత్య చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మి, మాధవి, రేఖ, చిత్రలేఖ,అర్చన, కీర్తి, మల్లీకా, శోభ, చంద్రకళ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురంలో గ్రామంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది ధనుంజయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు వట్టిపల్లి యాదగిరి పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి

వలిగొండ : మండలంలోని దుప్పెల్లి మధిర ఎర్రకాల్వలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర లింగస్వామి, లింగయ్య, యాదయ్య, మదారు, యాదయ్య, బాలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



భువనగిరి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు



రామన్నపేట: కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



చౌటుప్పల్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



యాదగిరిగుట్ట రూరల్: చిన్నకందుకూరులో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న విద్యార్థులు



మోటకొండూర్ జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

భువనగిరి: పట్టణ కేంద్రంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్, బండారు శ్రీనివాస్‌రావు, రంగారెడ్డి, వెంకటేశం, సోమయ్య, మోహన్‌రెడ్డి, నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు అయిత రాములు, రీజియన్ చైర్మన్ ప్రభాకర్, కార్యదర్శి వేణుమాధవ్, సోమశేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక సాధన హైస్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో కరస్పాండెంట్ ధనాఫ్ రెడ్డి, ప్రిన్సిపల్ సంగీత పాల్గొన్నారు. శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్‌బీ మల్లేశం, అధ్యాపకులు సత్యనారాయణ, నవీన్, రమేష్, శ్రావణి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండల పరిధిలోని రాయగిరిలోని యునిటీ కళాశాల ఆఫ్ ఫార్మసీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంపాటి శ్రీనివాస్, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఏఓ సునిత, మాజీ ఎంపిపి అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ జిలుగు సతీష్ పవన్, ఎల్లంల శాలిని, కడమంచి ప్రభాకర్, అంకర్ల మురళి, సత్యం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. చిన్నకందుకూరులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులు జానకి, హరిశంకర్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సీతారాంపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, వెంకట్‌రాం రెడ్డి, హేమలత, సుధారాణి, లావణ్య, కాశీరామ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాల, కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.రమాదేవి, ఉపాధ్యాయులు దూడల వెంకటేష్, సత్యనారాయణ రెడ్డి, నరేంద్రస్వామి, సైదులు, పరమేష్, శంకర్‌రెడ్డి, శ్రీధర్, హేమలత, సుజారాణి, కవిత పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని ట్రినిటీ హైస్కూల్, చందన స్కూల్, మల్లికార్జున స్కూల్, గ్రీన్‌గ్రోవ్ స్కూల్, ప్రతిభ ఒకేషనల్ కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజులను సన్మానించారు. కార్యక్రమాల్లో ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్, సిల్వేరు శ్రీనివాస్, అవ్వారు రామేశ్వరి, సిల్వేరు ధనలక్ష్మి, ప్రతినిధులు వెన్‌రెడ్డి సంధ్య, పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్య, పూజ, యువరాజు, స్వప్న, పద్మ, గీత పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమను, ఉపాధ్యాయురాలు విజీనాను సన్మానించారు.

బొమ్మలరామారం : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో రిటైర్డ్ లెక్చరర్ కాటేపల్లి చంద్రారెడ్డిని తహసీల్దారు శ్రీనివాసరావు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, పలువురు పూర్వ విద్యార్థులు ఉప్పల జనార్దన్ రెడ్డి, ఎడిజర్ల భూపాల్, ఎల్లబోయిన శ్రీహరి, గూదే బీరు మల్లయ్య, బేతాల శ్రీనివాసులు, ఇప్పల పల్లి నరేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పులిగిల్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా చేయూత, కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకిటి రాం రెడ్డి, కూరెళ్ల విఠలాచార్య, చంద్రకలా రెడ్డి, సుంకోజు భాస్కర్, రెబ్బ మల్లికార్జున్, దుర్గా ప్రసాద్, ఎండీ జిలాని, స్వామీ రాజ్, శ్రీనివాస్, విమలా తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, కరస్పాంటెండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం, స్వాతి, ఉపాధ్యాయులు భానుప్రకాశ్, దయాకర్, మురళి, పాష, లావణ్య, సంధ్యారాణి, శైలజ, ప్రియాంక, లలిత, స్వాతి, సంతోష, నవీన్, సరిత, అనిత, మమత, ప్రణవి, గీతాంజలి, మౌనిక పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజగోపాల్, బాలగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, జ్యోతి, ప్రభాకర్‌రెడ్డి, విశ్వరూపం, నవనీత పాల్గొన్నారు.

రామన్నపేట : కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడమే విద్యార్థులకు గురువులకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. గురువారం వెల్లంకిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. సిరిపురంలో తన చిన్ననాటి గురువు మల్లయ్యను రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాహత్‌ఖానం, బి.సంజీవ, టి.సురేందర్‌రెడ్డి, తిరుగల మల్లికార్జున్, గంగుల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామానికి చెందిన మేడి శ్రీనువాస్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటనర్సయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ ఎం. సత్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు డి. వెంకన్న, ఉపాధ్యాయులు స్వామి, వర ప్రసాద్, శ్రీనువాస చారి, అనురాధ, వెంకటేశం పాల్గొన్నారు.



వలిగొండ : ఉపాధ్యాయులకు మెమొంటోలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



ఆత్మకూరు(ఎం) : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఆలేరు రూరల్: సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



భూదాన్‌పోచంపల్లి : సన్మానం పొందిన ఉపాధ్యాయులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బెలిద నాగేశ్వర్, పలుసం సతీష్, గంగాపురం దైవాధీనం, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అసంపూర్తిగా ఉన్న రెక్వెస్ట్ బస్టాప్‌ను పూర్తి చేయాలని, బీబీనగర్‌లో కొనసాగుతున్న వలిగొండకు చెందిన గురుకుల పాఠశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, నరేందర్, ఏసోబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాఠశాలల సమయానుకూలంగా బస్సులు నడిపించాలి

భువనగిరిటౌన్ : పాఠశాలల సమయానుకూలంగా బస్సులు నడిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి కంట్రోలర్ వైఎన్. రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడారు. పులిగిల్ల నుంచి భువనగిరికి వచ్చే బస్సులు సమయానికి రావడం లేదన్నారు. దీంతో విద్యార్థులు సమయానికి పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ కుమార్, కాసాని శ్వేత, ఆలేటి సాత్విక, వేముల హారిక ,వీరవెల్లి పూజిత, మహేందర్ ,సందీప్, వినయ్ ,వంశీ, తరుణ్ అరుణ్ పాల్గొన్నారు.

కొణతం దిలీప్‌ను అరెస్టు చేయడం తగదు

మోత్కూరు: తెలంగాణ రాష్ట్ర డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర ఇన్‌చార్జ్ కొణతం దిలీప్‌ను అరెస్టు చేయడం తగదని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జంగ శ్రీను అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. గత కొంత కాలంగా ప్రభుత్వ తప్పులను సోషల్ మీడియాలో ఎత్తి చూపుతున్న కొణతం దిలీప్‌ను ప్రభుత్వం టార్గెట్ చేసి అరెస్టు చేశారన్నారు. దిలీప్ అరెస్టుపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

మోత్కూరు : మోత్కూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం 14వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు డీఆర్‌డీఓ సురేష్ హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో అలసత్వం వహించే ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన 345 పనులపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ ఆఫీసర్ మందడి ఉపేందర్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ వీరమల్లు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, ఎంపీడీఓ పి.శంకరయ్య, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, సోషల్ ఆడిట్ టీమ్ మేనేజర్ అంజగౌడ్, స్టేట్ రిసోర్స్‌పర్సన్ రాజు, ఏపీఓ పి.కరుణాకర్, జాఫర్, యాదగిరి పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

అడ్డగూడూరు : మండలంలోని బొడ్డుగూడెం, కోటమర్తి, జానకీపూరం, ధర్మారం ,అజీంపేట, మానాయికుంట, కంచనపల్లి , చౌల్లరామరం, చిన్నపడిశాల గ్రామాల్లో గురువారం ఉపాధిహామీ పనులపై గ్రామ సభ నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.పి స్వామి, జేఈ సుధాకర్, అశోక్, వెంకన్న, శృతి, అనిల్, ప్రభాకర్, సబితా పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

భువనగిరి రూరల్ : మండలంలోని ప్రెసిడెన్సీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాయగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెన్సి విద్యాసంస్థల చైర్మన్ తీల జయలక్ష్మి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ జోజప్ప, వెంకటేశ్వర్లు, జోసఫ్, రాణి, సుహాసిని పాల్గొన్నారు.

శిథిలావస్థ ఇళ్లలో నివాసం ఉండొద్దు

మోత్కూరు : శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉండొద్దని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. గురువారం శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించారు. శిథిలమైన ఇళ్లలో నివాసం ఉంటే వర్షాలకు కూలే అవకాశం ఉంటుందన్నారు.

ఓటరు జాబితా సవరణపై శిక్షణ

బీబీనగర్: బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బీఎల్ఓలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నర్సిరెడ్డి, రామరాజు, నరేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన వర్రెపాటి వెంకటేష్ ఇటీవల మృతి చెందాడు. 2009 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 11 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, సతీష్, మనుమటి నరేష్, బండి రమేష్, బిక్షం , గణేష్, హరీష్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం ఓటేశ్వరం శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయాభివృద్ధి కోసం పీఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత పడమటి మధుసూదన్ రెడ్డి, పడమటి నరేందర్ రెడ్డి గురువారం రూ.50వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా రామకృష్ణ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర్ పంతులు, సిరికొండ అశోక్, పిట్టల శ్రీశైలం, ఏదునూరి నరేశ్, గోగు పోశాలు, బొల్లెపల్లి మాణిక్యం, ఏదునూరి నరసింహ, జిట్టా రామకష్ణ రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల మాజీ ఎంపీటీసీ కొర్న నరేష్ తన కుమారుడు కొర్న నిహాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సాయిబాబా ఆలయానికి రూ.10 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ప్రకాష్, శ్రీనివాస్ శర్మ, అనూష, రామచంద్రయ్య పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆలేటి అనిల్ అన్నారు. గురువారం జిల్లా లేబర్ ఆఫీసర్ సయ్యద్ మూయిజ్‌ని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ ఐఎన్‌టీయూసీ యూనియన్ వెంకటేష్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్, ప్రభాకర్, నాగరాజు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

యాదగిరిగుట్ట: ఇటీవల జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న యాదగిరిగుట్ట ఎంపీడీఓ కె.నవీన్‌కుమార్ గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, బాలరాజుగౌడ్, నాయకులు దుంబాల వెంకట్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కౌన్సిల్ తీర్మానం కోసం వినతి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని మద్యం దుకాణాల నుంచి పన్నులు వసూలు చేయడానికి గెజిట్ నోటిఫికేషన్ కోసం మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని కోరుతూ మోత్కూరు పట్టణానికి చెందిన యువకులు అవిశెట్టి యాదగిరి, వారాల రాఖేష్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఇతర దుకాణదారులు తీసుకున్నట్టుగానే మద్యం షాపుల యజమానులు వ్యాపార లైసెన్సులు తీసుకుంటున్నారని, మద్యం అమ్మకాలతో వచ్చిన ఆదాయంపై మున్సిపాలిటీకి పన్నులు చెల్లించడం లేదన్నారు.

గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

బీబీనగర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ శ్రీధర్, సీఐ ప్రభాకర్ అన్నారు. బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గణేశ్ ఉత్సవ నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులకు నవరాత్రి ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. మండపాల నిర్వాహకులు పోలీస్‌లు రూపొందించిన ఆన్‌లైన్ లింక్‌ద్వారా తప్పనిసరిగా పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ రమేష్, ట్రాన్స్‌కో ఏఈ మనోహర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : మాట్లాడుతున్న సీఐ ప్రభాకర్

మోటకొండూర్: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి తహసీల్దార్ శాంతిలాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వినాయక ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీసీఓ ఎస్ శ్రీధర్, ఏఎస్సై రవికుమార్, కానిస్టేబుల్ మధు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్ : సమావేశంలో పోలీస్, రెవెన్యూ అధికారులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ జ్యోత్స్న

అడ్డగూడూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ జోత్స్న అన్నారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ్ అభియాన్ మాసోత్సవంపై అంగన్‌వాడీలకు, ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మధుర తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

మోత్కూరు : గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని మోత్కూరు ఐసీడీఎస్ సీడీపీఓ జ్యోత్స్న అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాహరం మాసోత్సవంపై అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, సీహెచ్ఓ దేవకి, హెల్త్ సూపర్‌వైజర్ ఊర్మిల తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పోషణ్ అభియాన్ మాసోత్సవంపై ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్‌బేగం, హైమావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాబేగం, సీహెచ్ఓ వెంకటేష్, కరుణ, వనజ, పర్వీన్, స్వర్ణ పాల్గొన్నారు.

ర్యాలీని జయప్రదం చేయాలి

మోత్కూరు : ఈ నెల 10, 11 తేదీలలో అడ్డగూడూర్ నుంచి ప్రారంభించనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన ప్రత్యామ్నాయ గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కోకన్వీనర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేషం అన్నారు. గురువారం బైక్ ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, రాములమ్మ, పైళ్ల యాదిరెడ్డి, కూరపాటి రాములు, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మూసీ పరివాహక మండలాలకు గోదావరి, కృష్ణా జలాలను అందించాలని మూసీ ప్రక్షాళన, గోదావరి కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా కోకన్వీనర్లు కొండమడుగు నర్సింహ, కోట రాంచంద్రారెడ్డి అన్నారు. ఈ నెల 13న నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి చంద్రారెడ్డి, విష్ణు, మంచాల మధు, గోవర్ధన్, జగన్, జంగయ్య, మల్లయ్య ఉన్నారు.

చేనేత కార్మిక సంఘం ఎన్నికలకు 29 నామినేషన్లు

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల్లో మొత్తం 29 నామినేషన్లు వచ్చాయని పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు, ఎన్నికల అధికారి సీత శ్రీరాములు తెలిపారు. పట్టణ కేంద్రంలోని చేనేత కార్మిక సంఘ భవనంలో గురువారం నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్ష స్థానానికి ముసునూరి యాదగిరి, కర్నాటి పురుషోత్తం, సీత కృష్ణ, అంకం పాండు, ఏలే శ్రీనివాస్, కొంక లక్ష్మీనారాయణ మొత్తం ఆరుగురు నామినేషన్లు వేశారు. ఇక రెండు మహిళా డైరెక్టర్ల స్థానాలకు ముసునూరి లక్ష్మి, గుండు రాజేశ్వరీ, ఏర్వ సీలమ్మ, గుర్రం హేమలత నామినేషన్లు వేయగా మిగిలిన 8 జనరల్ డైరెక్టర్ల స్థానాలకు మొత్తం 19 మంది నామినేషన్లు వేశారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం సాయంత్రం బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చిట్టిపోలు శ్రీనివాస్, అంకం మురళి, మెరుగు శశికళ, భిక్షపతి, కృష్ణ, కర్నాటి అంజమ్మ, బాలరత్నం పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ యశోధ

చౌటుప్పల్ : సాధారణ ప్రసవాలు మరింతగా పెంచాలని జిల్లా ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ యశోధ తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంపీహెచ్ఏలు, ఆశ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా సిజేరియన్ చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నార్మల్ డెలివరీల వల్ల కలిగే ప్రయోజనాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. హెచ్ఐవీ స్క్రీనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని, ప్రతి రోజూ జ్వర సర్వే చేపట్టాలని ఆదేశించారు. సివియర్ అక్యూట్ మాల్ న్యూట్రీషన్, మోడరేట్ అక్యూట్‌మాల్ న్యూట్రీషన్ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. సమయానికి విధులకు హాజరుకావాలని స్పష్టం చేశారు. సమావేశంలో పీఓఎన్‌సీడీ డాక్టర్ సుమన్‌కళ్యాణ్, వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, డాక్టర్ సంపత్‌కుమార్, హెచ్ఈఓ వసంత, ఎస్ఈఓ మధుమోహన్, సత్యనారాయణ, ఇస్తారి, శశికళ, ఝాన్సీ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

వలిగొండ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని అదనపు ప్రజా ఆరోగ్య అధికారి మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రామకృష్ణ తో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ధు, డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ అనూషా, అనురాధ, రమేష్, ప్రవీణ్, మరియమ్మ, రేణుక పాల్గొన్నారు.